
# క్షణికం

నందుల సుశీలాదేవి



కవరులో ఉత్తరం పెట్టేస్తూ చిరాగ్గా అన్నాడు రఘురాం.

"ఈ కృష్ణ ఎప్పుడూ ఏదో ఇటువంటి తంటా నా నెత్తిమీదకు తెస్తూనే ఉంటాడు."

పక్క సీట్లోంచి హరగోపాల్ నవ్వేడు.

"ఇప్పుడేమయిందోయ్"

రఘురాం కవరు అతని వద్ద గిరవాటు వేసి తన టేబిల్ వద్దకు వెళ్ళిపోయాడు.

ఉత్తరం తెరిచాడు హరగోపాల్.

"డియర్ రఘూ!

నాకో చిన్న సహాయం చేసి పెట్టాలి. సీలాదేవి అని నా స్నేహితుడి చెల్లెలు కొత్తగా M. Sc. పాసయింది. తను ఏదో రిసెర్చి ఇంటర్వ్యూ కోసం మద్రాసు వస్తోంది. అక్కడ ఆమెకు తెలిసిన వాళ్ళెవరూ లేరు. అందుకని ఆమెను కలుసుకొని కాస్త సహాయం చేయవలెను బుధవారం మెయిల్లో వస్తోంది......"

ఉత్తరం పూర్తి కాకుండానే హుషారుగా ఈల వేసేడు హరి.

"అరే! బాస్! అందమైన... బహుశా... అయ్యే వుంటుందిలే కనీసం వయసులో ఉన్న పిల్లకి కాస్త ఊరు గీరూ చూపించమంటే ఇక మహర్షిలా పోజు పెడ్తావే! అసలే యద్దనపూడి సులోచనారాణి హీరోలా అన్ని ఐశ్వర్యాలు ఉన్న వంటరిగాడివి..."

"నోరుముయ్" అంటూ ఫైలులో తల దూర్చేడు రఘు,

• • •

మెయిల్ ఆగిన వెంటనే సెకండ్ క్లాస్ లేడీస్ కంపార్ట్‌మెంట్ దగ్గరకు నడిచేడు,

రకరకాల వయస్సులో ఉన్నవాళ్ళు దిగుతున్నారు.

ఈ సీలాదేవి రూపురేఖలేమిటో... మైగాడ్ ... ఎరక్కపోయి ఈ రొంపిలో దిగేను......

చిటపటలాడుతున్న రఘు మొహం హఠాత్తుగా కాస్త వికసించింది.

సన్నంగా. చామనచాయగా ఉన్న ఓ అమ్మాయి దిగి దిక్కులు చూస్తోంది.

"... చూడండీ!... మిస్... మీరేనా సీలాదేవి..."

"మీరే నేమిటి రఘురాం అంటే! వచ్చారా! మీరు వస్తారో రారోనని హడలి చస్తున్నాను. ఇప్పుడా రావటం! వంటరిగా వస్తున్నాకదా! వెంటనే కనపడవద్దూ!..."

తుపానులా వున్న ఆమె వాక్ప్రవాహానికి తెల్లబోతూ అన్నాడు రఘురాం,

"ప్రయాణం... బాగా జరిగిందా...?"

"నా తలకాయలా జరిగింది. బుద్ధిలేక బయల్దేరాను. చచ్చే విసుగ్గా ఉంది"

నోరు చప్పున మూసుకొని దారి తీశాడు రఘురాం.

తాళం తీసిన రఘుతోపాటు ఇంట్లోకి అడుగు పెడుతూ అంది.

"ఇదేనా మీ ప్రాసాదం!"

రఘు కోపంగా చూసి మాట్లాడలేదు.

# క్షణికం

నీల స్నానానికి వెళ్లిన తరవాత పడక కుర్చీలో అశాంతిగా వాలేడు రఘురాం.

రేపు ఆమెకు ఇంటర్వ్యూ. రాత్రి మెయిల్‌కి తిరిగి వెళ్ళిపోతుంది. ఓ ముప్పయ్యారుగంటలు ఈ దుర్భరూహాదుతాన్ని భరించక తప్పదు.

అసలు తనకి ఆడవాళ్ళతో మాట్లాడటమం టేనే లోపలనుంచి కంగారు తోసుకు వస్తుంది.

పోనీ ఈ వచ్చిన అతిథి గారు కాస్త నెమ్మదయిన అమ్మాయి అయితే బావుండేది.

—ఇదేం పిల్ల!

వచ్చి అరగంట కాలేదు. తనని వో వూపు వూపేసింది.

తల తుడుచుకుంటూ వచ్చి ఎదురుగా కూర్చుంది నీల.

"అమ్మయ్య హాయిగా వుందండీ. అసలు నాకు ప్రయాణాలంటే చిరాకు. అతిరాభ్యాసం మొదలుకుని విశాఖపట్టణం లోనే చదువంతా అయిపోయింది. ఈ ఐ. ఐ. టి. ఇంటర్వ్యూకి రావాలనుకోలేదు. కాని మా అన్నావాళ్ళు బల వంతం పెట్టి పంపారు. అదేం! అట్లావున్నారు! ఒంట్లో బాగుండలేదా?

కంగారు పడ్డాడు రఘురాం.

"అహా! అదేం లేదు. ఇదిగో కాఫీ తీసుకోండి." "రెండు గదులైనా మీ ఇల్లు చక్కగా వుందండీ. అసలు అన్నయ్య మీరు బ్రహ్మచారులని చెప్పినపుడు ఓ గదిలో ఇద్దరో ముగ్గురో కలిసి వుంటారని ఏమేమో అనుకున్నాను. ఇంత విశాలమైన వాటాలో ఇంటిని ఇంత బాగా అలంకరించుకొని ఉంటారనీ అనుకోలేదు. ఈ నిర్మల్ పెయింటింగ్స్ కొన్నవేనా?"

గోడలవైపు చూస్తూ కుతూహలంగా అడుగుతున్న ఆమె మొహాన్ని చూస్తూ ఏమీ మాట్లాడలేదు. ఇందాకటి విసుగు, చిరాకూ తగ్గి ప్రసన్నంగా, ఆహ్లాదంగా సంభాషిస్తున్న ఆమెను విచిత్రంగా పరిశీలించసాగేడు రఘురాం.

నీల హఠాత్తుగా మాటలు ఆపేసింది.

మీరు నా మాటలు వినడం లేదు. ఏదో బాగుతున్నానని మీ ఊహ. అసలు నేనెందుకు మాట్లాడాలి" ఆమె కోపంచూసి అప్రతిభుడయ్యేడు రఘురాం.

"అరె. సరే! ఎం. ఎస్ సి. లో మీ సబ్జెక్టు ఏమిటి?"

"ఈ ఫైలులో నా గురించి అన్నీ వున్నాయి చూసుకోండి.

విసురుగా అతనిముందు ఫైలు గిరవాటువేసి ముందుగదిలోకి వెళ్ళిపోయింది.

రఘురాంకి విపరీతంగా చిరాకు వచ్చింది

"ఇలాంటి మూడ్సువున్న ఈ అమ్మాయిని ఎమని వాళ్ళ వాళ్లు ఒంటరిగా పంపారో!

—ఈవిడతో నిరంతరం వేగేవాళ్ళు ఎంతటి అభాగ్యులో... విసురుస్తూ లేచేడు.

గడిపై గుమ్మాన్ని రెండుచేతులతోనూ పట్టుకొని అన్నాడు.

"భోజనం చేద్దామా?"

కిటికీలో నుండి బయటకు చూస్తున్న నీల వెనక్కు తిరిగింది.

ఆమె కళ్లు ఆనందంతో మెరుస్తున్నాయి.

"చూడండీ ఎంతబాగున్నాయో."

నీల వెనుకగా నిలబడి చూసేడు

అదిగో అటుచూడండి. ఆ సనకాంబరాలు పలాశీలు ఎంత బాగున్నాయో కోసుకునేదా?"

"పని పిల్లను రానివ్వండి. కోసిస్తుంది."

—కారియర్ విప్పుతూ అన్నాడు రఘురాం.

"రేపు మీ ఇంటర్వ్యూ ఎన్ని గంటలకు?"

"ఉదయం తొమ్మిది గంటలకు. అంతా అయ్యేసరికి ఏ పన్నెండో అవుతుంది సాయంత్రం కాస్త ఊరుచూసి రాత్రి మెయిల్ ఎక్కేయడమే..."

"ఈ సాయంత్రం బీచ్‌కి వస్తారా?"

"ఓ! మా విశాఖ బీచ్ కంటే మెరినా బావుంటుందిట కదూ!"

"చూస్తారుగా"

—నీలను బీచ్‌కి తీసికెళ్ళటమంత పొరపాటు పనిలేదని రఘురాంకి తెలిసివచ్చింది.

నీళ్ళల్లో దిగి చీర కుచ్చెళ్ళన్నీ తడుపుకొంది. వేరుశనగకాయలు కొని అతన్ని తినమని గొడవచేసింది.

జీవితంలో ఏనాడూ కంఠం సారించని అతన్ని పాటలు పాడమని వేధించింది.

రాత్రి పక్కమీద వరగబోతూ రేపు రాత్రికి ఈ ప్రళయాన్ని వదలించుకోవచ్చును కదా అనుకున్నాడు.

—ప్రక్క గదిలోనుంచి నీల అరచింది.

"ప్రొద్దుటే లేవండి"

సమాధానం యివ్వ లేదు రఘురాం.

ఎండ చురుక్కుమని మొహాన్ని తాకుతూంటే మెలకువ వచ్చింది రఘుకి.



చంద్రమండలానికి అమెరికా విసిరిన రాకెట్ సర్వేయర్-7 మచ్చుకు అక్కడి మట్టిని తవ్వి తెస్తున్న దృశ్యం

చాచి చూసుకున్నాడు.

ఏడుదాటి పది నిమిషా లయింది.

కంగారుగా లేచాడు

ముందు గదిలోకి వస్తూ ఆగిపోయేడు.

గాఢంగా నిద్రపోతోంది వీల.

ఎంత నిర్వికారంగా నిద్రపోతోంది.

ఆశ్చర్యపడ్డాడు రఘురాం.

ఏకోశానా ఈ పిల్లకు బాధ్యత అనేదే తెలియదే అనుకొన్నాడు.

గట్టిగా పిలిచేడు.

"వీలాదేవీ! ఏమండీ! వీలాదేవీ! లేవండి టైమవుతోంది మిమ్మల్నేనండీ"

బద్ధకంగా కళ్ళు విప్పింది.

ఆవులిస్తూ అంది.

"టైము ఎంతయింది?"

"ఏడెడంత అయింది, ఇంక టైము లేదు. లేవండి."

కష్టపడి ఓ అయిదు నిమిషాలకు లేచి కూర్చొంది.

"మోకాళ్ళమీద తల ఆన్చుకొంది.

ఇంక ఫర్వాలేదు. లేస్తుంది అనుకొంటూ వెనుదిరగబోయాడు.

అతని ఆశల్ని నేలకంటా కూలదోస్తూ తిరిగి మంచంమీద వాలిపోయి తలగడలో మొహాన్ని దాచేసుకొంది.

ఎన్నడూరాని కోపం వచ్చింది రఘుకి

ఆమె మంచం దగ్గరగా వెళ్ళి గట్టిగా అరిచేడు.

"మీరు ఇంటర్వ్యూకి వెళ్ళనంటే చెప్పండి నేను లీవ్ కాన్సిల్ చేసుకొని ఆఫీసుకు పోతాను.

అతన్ని మరమరా చూస్తూ మంచం దిగింది వీల.

ఆవిడ ముస్తాబు పూర్తయేసరికి మరో గంట అయింది.

టాక్సీ పిలిచేడు రఘురాం.

తాళం వేసి వీల వెనుకగా మెట్లు దిగబోయాడు రఘురాం.

తటుక్కున వెనుదిరిగింది వీల.

"ఉండండి. నా సర్టిఫికెట్స్ తీసుకోనేలేదు.

"మరి అక్కడ భరతనాట్యం చేయాలని బయల్దేరారా?" అని అడుగుదామనుకొన్నాడు రఘురాం.

కాని వీల తీవ్ర వాగ్ధాటి గుర్తుకు వచ్చి మౌనంగా వుండిపోయేడు.

తిరిగి తాళం వేయబోతున అతని ఆపి లోపలకు వెళ్ళి కర్చీఫ్ తెచ్చుకొంది

తలుపు తాళం నొక్కకుండా నిశ్శబ్దంగా నుంచున్నాడు రఘురాం

టాక్సీలోనుండి వీల అరిచింది.

"రండి టైమవుతోంది''

"మీరు యింకా ఏమున్నా మరచిపోయారేమోనని చూస్తున్నాను.''

కోపంగా మొహం తిప్పుకుంది వీల

ఇంటర్వ్యూకి వచ్చిన వాళ్ళని చూస్తూ ఆశ్చర్యంతో ఆమె కళ్ళు విప్పారితాలయ్యాయి

"ఏమండీ రెండు రిసెప్షనిస్ట్ పోస్ట్స్ కోసం యింతమంది వచ్చేరేమండీ"

రఘురాం నవ్వాడు.

"మీకింకా లోకానుభవం లేదు. అంతే. అట్లాగే వస్తారు"

గంటన్నర అయేక అలసిన మొహంతో అతని దగ్గరకు వచ్చింది వీల.

ఆదుర్దాగా అన్నాడు.

"ఇంటర్వ్యూ అటెండ్ అయ్యేరా?"

"నా ఈ సీటు రాదండి

"అదేం?"

"ఈ వేసవి సెలవుల్లో బాగా కాలక్షేపం చేసేనేమో అసలు నాకు మొన్న మొన్న చదివినవే గుర్తు లేవు. వాళ్ళు మిటేమిటో అడిగేరు. ఒక్కటి కూడ గుర్తు లేవు అదవరే కాదండీ! అన్ని ఈ యింటర్వ్యూకి ఎంతెంతటి వాళ్ళు వచ్చేరనుకున్నారు. చాలామంది యూనివర్సిటీ వస్తు. నా ఫస్టు క్లాసు చూసుకునే గొప్పగా అప్లై చేశాను కానండీ ఎంతెంత తెలివయినవాళ్ళు వచ్చేరనుకున్నారు. ముఖ్యంగా ఒకతను ఎమ్మెస్సీలో రికార్డు బ్రేక్ చేసిన అతను. ఇంకొక అమ్మాయి వెంకటేశ్వర యూనివర్సిటీ వస్తు. వాళ్ళ యిద్దరికే ఆ రెండు పోస్టులు వస్తే బాగుంటుందండీ."

పసిపిల్లల ప్రవృత్తితో మనస్ఫూర్తిగా అంటున్న వీలను చూసి ముగ్ధుడయ్యేడు రఘురాం.

సాయంత్రమవుతూనే అతన్ని తొందర పెట్టి షాపింగ్‌కు తీసుకొని వెళ్ళింది వీల.

"ఏమండీ! ఇక్కడ కంజీవరం చీరలు చాల మంచివి దొరుకుతాయి కదండీ


"ఆహా! అట్లాగా! చీరెలు మీ ఊర్లోనేనా కొనుక్కోవచ్చు. ఊరులో చూడదగినవి ఎన్నో వున్నాయి"

"అబ్బే! ఇంకొకసారి తిరిగొచ్చి మద్రాసంతా చుట్టేస్తాము. ప్రస్తుతానికి షాపింగ్ చెయ్యాలి."

ఒక కొట్లోకి వెళ్ళి మొత్తం షాపులోని రకాలన్నీ తీయించి తిరగవేసి మరగవేసి పదవి



చంద్రమండలంలో సర్వేయర్ - 7 దిగినచోట అగాధం పక్కన కఠిన శిలాభూభాగాన్ని చూడవచ్చు.



లండన్‌లో మెజిషియన్ ముఖ్య కేంద్రాలలో రాశిచక్రం- ఇది ప్రపంచ ప్రసిద్ధిచెందిన మెజీషియన్స్ సంఘం - ఇందులో వారువాడే మంత్రదండాలు పనిముట్లు అనేకం ప్రదర్శిస్తున్నారు

# క్షణికం

విరిచేసింది. గంటన్నర తర్వాత ఆ కొట్లోంచి పిరపంగా బయటకు రాబోతూ ఆ షాపు యజమాని వైపు ఓ చూపు విసిరేడు రఘురాం.

-వీరయితే వళ్ళు హూనం చేసేలా చూస్తున్నారు ఆ షాపులోని వాళ్ళు.

మరో షాపులోనికి ప్రవేశిస్తూనే షో కేసులోని రకాలతోపాటు కొట్లో కనపడినవన్నీ కొని షాపు గంటలో రెండు వందల యాభై బిల్లు చెల్లించింది.

"మా కొట్టుకు తరచు దయచేస్తూ వుంటారు కదూ" అన్నట్లు ఆ షాపువాడి చూపులు రఘురాంని అభిమానంగా పలకరించేయి.

రకరకాల బొమ్మలతో, చీరెల ప్యాకెట్లతో

ఇద్దరూ కలిసి ఇంటికి వచ్చేసరికి ట్రెయిన్‌కి గంటన్నర టైము వుంది.

-పీల హడావుడిగా సూటు కేసూ, హోల్డాలు సర్దుకొంటోంది.

-విశ్రాంతిగా వాలు కుర్చీలో పడుకున్నాడు రఘురాం.

-హమ్మయ్య! ఈ గాలివాన వెలిసి తెరిపిడి ఇవ్వబోతోంది.

రెండు రోజులుగా తన ప్రశాంత జీవితాన్ని చిందరవందర చేసేస్తూ ఈ పీలాదేవి అగమనం జరిగింది,

-ఆఫీసు నుంచి క్లబ్‌కి వెళ్ళి కాసేపు టెన్నిస్ ఆడి, ఇంటికి వచ్చి విశ్రాంతిగా ఏదో నవల తీసుకొని నిద్ర వచ్చేదాకా చదవటం ఒక రకంగా క్రమబద్ధంగా నడిచే జీవితం తనది.

-ప్రచండ మారుతంలా తన ప్రశాంత గృహంలో ఈ రెండు రోజులు సుడిగాలి రేపింది పీల.

-ఈవిడను ట్రెయిన్ ఎక్కించి వేస్తే యింక తన బాధ్యత తీరిపోతుంది.

-ఓ గంటన్నరలో తను తిరిగి తన ప్రశాంత తను యింటిలో నెలకొల్పుకోవచ్చును.

-తృప్తిగా నిట్టూర్చబోయాడు రఘురాం.

-అతని మనసులో ఎక్కడో కలుక్కుమంది.

-అతననుకొన్నట్లుగా మనస్సు తేలికగా విశ్రాంతి పొందలేదు.

-రంగు రంగుల హరివిల్లు వంటి వ్యవహారంతో యింటిని, తననూ అల్లకల్లోలం చేసిన పీలాదేవి నిష్క్రమణం అతనిలో పూర్తి ఆనందాన్ని ఇవ్వటంలేదు.

రఘురాం తనలో తానే తెలబోయాడు.

-సూట్ కేస్ తాళంవేస్తూ పీల అడిగింది,

"ఏమండీ! ఇంక బయల్దేరుదామా"

ఉలిక్కిపడ్డాడు రఘురాం.

-తడబడుతూ లేచి నిలబడ్డాడు.

-సెంట్రల్ స్టేషన్‌లో ప్రవేశిస్తుంటే అంది పీల.

"మీకు ఈ రెండురోజులూ చాలా శ్రమ యిచ్చేను. అసలు ఎక్కడికైనా వెళ్ళితే సర్దుకుపోవటం నాకు రాదు. కాని మీరు నాకు చాలా మంచి అతిథ్యాన్ని యిచ్చేరు. అన్నయ్య స్నేహితుడికి తెలుసున్న వారైనా నన్ను వో స్నేహితురాలివిగా చక్కగా ఆదరించేరు."

రఘురాం ఏమీ మాట్లాడలేదు.

-అతని మనస్సు అతని ఆధీనం తప్పి వివిధంగా విన్యాసాలు చేస్తోంది.

ట్రెయిన్ ఎక్కి కిటికీవద్ద కూర్చుంది పీల

"ఎప్పుడైనా మీరు మా ఊరు వచ్చి మా అతిథ్యాన్ని స్వీకరించాలి, తప్పకుండా వస్తారుకదూ"

రఘురాం నవ్వేడు.

"తప్పకుండా వస్తాను."

"మీకు ఈ రెండురోజులు చాలాచిరాకు తెప్పించేను కదూ,"

పీల కళ్ళు ఆర్ద్రతతో మెరిశాయి,

రఘురాం కంగారుగా అన్నాడు,

"అహాఁ, అదేంలేదు, మీరిట్లా వచ్చి నా అతిథ్యాన్ని స్వీకరించడం నా అదృష్టం"

పకపకా నవ్వింది పీల.

"ఈ బోర్ తప్పిపోతుందని మీకు లోలోపల సంతోషం. పైకి డ్రమాటిక్‌గా డైలాగులు వల్లిస్తున్నారు."

మెల్లగా నవ్వేడు రఘురాం,

ట్రెయిను కనుచూపుమేర దాటేవరకూ చేయి వూపుతూ నిలబడిపోయేడు.

ఆ తర్వాత ఇంటికి బయల్దేరాడు.

మెల్లగా ఇంటి తాళంతీసి గదిలోకి అడుగు పెట్టేడు.

అంధకారంగావున్న గదిలో తడుముకుంటూ స్విచ్ వేశాడు,

చీకట్లు పారద్రోలుతూ లైటు కాంతులను విరజిమ్మింది.

మెల్లగా ప్రక్కమీద వాలేడు

అతని మెడకు మృదువుగా ఏదో గుచ్చుకొంటూంది.

తీసి చూసేడు.

-క్రిందటి రోజు పీల కురుల్లో మురిపాలు చూపిన కనకాంబరాలు,

-వాడిన ఆ పూలదండవైపు అట్లాగేచూస్తూ చాలసేపు వుండిపోయేడు రఘురాం, ఆ తర్వాత నిట్టూరుస్తూఅశాంతిగా కళ్ళుమూసుకున్నాడు,

రూ 20/- లకు వాచి పొందండి

మేము కొత్తగా కని పెట్టిన స్కీము ద్వారా రు 147/- లు విలువగల రోమర్ పాప్యులర్ వాచి యీ 20/-లకే పొందండి ఈరోజే ఆర్డరు చేయండి



Romer Agencies
(A) ...
Box 1441, DELHI-...